50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18.

పడిప్రతి 50 పైసలు

శుక్రవారం 4-5-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 17

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662253

ORGANO
ELEPHANT BRAND
పనుగుపూడ్కు రబ్బర్ రోలర్సువాడండి
ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లీ
బ్రాంచి : విజయవాడ

# రోశయ్య అంతపని చేస్తాడా?

( మా రాజకీయ పరిశీలకుడు )

కౌన్సిల్‌లో ప్రతిపక్షనాయకుడు శ్రీ కె. రోశయ్య ముఖ్యమంత్రిని కలుసుకొని మాట్లాడడంలో పరిపరివిధాలైన వూహాగానాలకు ఆస్కారం కలిగింది. రోశయ్య నేరుగా ఇందిరాకాంగ్రెస్‌లో చేరబోతున్నాడని, మంత్రి కాబోతున్నాడని, చెన్నారెడ్డి గారు వెంగళరావు వర్గాన్ని చీల్చబోతున్నారని వార్తలొస్తున్నాయి. రోశయ్యగారు అప్పుడప్పుడు ముఖ్యమంత్రిని కలుసుకుంటుంటారు; అప్పుడంతా ఇటువంటి ఊహాగానాలు జరిగేవికావు. ఇప్పుడు అటువంటి వార్తలొస్తున్నాయంటే, ఏదో రాజకీయమైనకదలిక వుందిఅనిపిస్తుంది.

రోశయ్యగారు మంత్రిత్వం ఎరకు లొంగి ఒక్కడుగా ఇందిరా కాంగ్రెస్‌లో చేరిపోతాడని మేమనుకోము. ప్రతిపక్ష నాయకత్వం నుండి అవకాశవాద నాయకత్వానికి గంతువేస్తాడనికూడా అనుకోము. మంచిపేరును వదలి చెడ్డపేరును తెచ్చుకుంటాడని సైతం చెప్పలేము. ఆయన ఇందిరాకాంగ్రెస్‌లో చేరుతారు; కాని ఒక్కడుగాకాదు. వెంగళరావును వెన్నుపోటు పొడిచికూడాకాదు; వర్గంతో చే చేరుతారు. మంత్రిత్వ అవకాశముండే వర్గం సమ్మతితోనే స్వీకరిస్తారు. దిగజారడు; నెట్టుగానే, హుందాగానే వ్యవహరిస్తారు.

రోశయ్య పై ఖరినిగూర్చి ఇంత దృఢంగా చెప్పగలుగుతున్నామంటే, తక్కువ అనుభవంతోనే ఆయనంటే ఈ పరిశీలకుడికి అంతటి సదభిప్రాయం ఏర్పడింది. కాంగ్రెస్‌లోకూడా రాష్ట్రంలో

—కొరవ 7వ పేజీలో



నెల్లూరు బార్ డిన్నర్‌లో ముఖ్యఅతిథి చీఫ్‌జస్టిస్ కొండయ్యగారిని మాలాలంకృతుని చేస్తున్న 'హోస్టు' జి. వెంకయ్యనాయుడు

సింహపురీయుల గృహాలంకరణకు

ఇకముందు మీరు మద్రాస్ పోనవసరంలేదు.

—నెల్లూరు జిల్లా హక్కుదారులు—

గోదావరి ప్లయ్‌వుడ్స్ లిమిటెడ్ వారి ఫ్లష్ డోర్స్, బ్లాక్‌బోర్డ్స్, టీక్ ఉడ్ ప్లయ్‌వుడ్స్

ఇండియన్ ప్లయ్‌వుడ్స్ లిమిటెడ్‌వారి ఫ్లష్ డోర్స్, బ్లాక్ బోర్డ్స్, నొవాటిక్ సూపర్ ప్లయ్‌వుడ్స్, టేక్‌వుడ్‌ప్లయ్‌వుడ్. కాంక్రీట్ ప్లయ్‌వుడ్స్

వెస్టర్న్ ఇండియా లిమిటెడ్ వారి వాటర్‌ప్రూఫ్ ప్లయ్‌వుడ్స్.

U-FOAM కంపెనీవారి పరుపులు, దిండ్లు, కుర్చీ సీట్లు

M. M. FOAM కంపెనీవారి పరుపులు, దిండ్లు, కుర్చీ సీట్లు

కంపెనీ ధరలకే లభించును.

మీరు ఆర్డరిచ్చిన సైజులలో గోదావరి ప్లయ్‌వుడ్ లిమిటెడ్‌వారి ఫ్లష్‌డోర్స్, విండోడోర్సు కోరినవిధంగా సకాలంలో యివ్వగలము.

"స్పీడెక్స్" స్లాటెడ్ అంగిల్ రాక్స్ మావద్ద లభించును.

ఫెవికాల్, అల్యూమినం పైపులు, సైడ్ బీడింగ్స్ అన్నిసైజులలో మావద్ద వున్నవి.

— విచ్చేయండి —

శ్రీ రాజరాజేశ్వరి ఏజన్సీస్

జొన్నలగడ్డవారివీధి (హోటల్ స్వప్న ఎదురుగా)

ట్రంకురోడ్డు : : నెల్లూరు-1

# నీళ్లు.. నీళ్లు.. నీళ్లు..!

ప్రకాశంజిల్లాలో మంచినీటి కటకట అప్పుడే మొదలైంది ఈజిల్లాకు ఈసమస్య ఈనాటిదికాదు. శతాబ్దాలపాతది. 'ఏండ్లు పూండ్లు' గడచిపోతున్నా ఈ సమస్య మాత్రం తీరడంలేదు. అదీగాక ఎండలు మరీ మిడిసి, మిడిమేళంగా కాస్తున్నందువల్ల ఎక్కడెక్కడి బావులు చెరువులు ఎండిపోతున్నాయి.

ప్రకాశంజిల్లాలో శితాలూకాలు పూర్తిగా కొండదారి ప్రదేశాలు కోట్ల సగిలే ఈఎండలకు ఇక ఆతాలూకాలలో పరిస్థితి ఎట్లావుంటుందోఊహకందడంలేదు, అసలు నీరు దొరకడమే అంతంత మాత్రంగావుండే ఈతాలూకాల్లో నీటిలో ఫ్లోరిన్ కలసివుండడంవల్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది.

ఈపరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రతిగ్రామంలో బోరింగులు ఏర్పాటుచేసింది. కానీ వీటిలో పని చేస్తున్న వాటిసంఖ్య చాలతక్కువ. చెడిపోయిన వాటిని బాగుచేసేదిక్కువుండదు. వీటికోసం ప్రభుత్వం ఒకప్రత్యేక శాఖను కూడా ఏర్పాటుచేసింది. కానీ, ఆ శాఖాద్యోగులకు పల్లెలకుపోయి పని చేయడం నామోషి. ఠంచనుగా జీతాలు తీసుకోవడం తప్ప వారు వాస్తవంలో చేస్తున్న పని శూన్యం, అందువల్ల ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల లిస్టు తయారుచేసేటప్పుడు తప్ప ఈబోరింగులు ఎవరికి ఉపయోగపడడంలేదు.

దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా, దయనీయంగా

**ఒంగోలు జిల్లా మంచినీటి కరువుతో కటకట లాడ్తుంది!**

వుంది. అసలే వీటికి 'కూర్పులు రాజ్యాలు' అనిపేరు. ఎండాకాలం వచ్చిందంటే ఈ తాలూకాల్లో గుక్కెడుతడువుకోడానికికూడా నీరుండదు. స్నానపానాలమాట వారానికొకసారి వినపడడమే కనాకష్టం. మైళ్ళకు మైళ్ళు నడిచి కావళ్ళతో నీరు తెచ్చుకోవలసివుంటుంది. ఎంత నీరని తెచ్చుకోగలరు? అందుకే నీటిని పెట్రోలులాగా పొదుపుగా వాడుకోవలసివస్తున్నది.

నీటికి ఇంత కటకటగావున్నా అధికారులలో చలనం లేకపోవడం ఆశ్చర్యంగా వుంది. దాహమైనప్పుడు బావి త్రవ్వుకోవటం మనకలవాటు. కానీ దాహంతో నో రెండిపోతున్నా, అధికారులు గుక్కెడు మిక్కిరనడంలేదు. తాత్కాలికంగానైనా ఏదోఒక ఉపశమనం ఆలోచించి పల్లెల్లోని పేదప్రజలకు ఇకనైనా గుక్కెడునీరు దక్కేటట్లు అందరూకలసి కట్టకట్టుకొని మరెక్కడైనా మంచినీరు దొరికే జిల్లాకు వలసపోవలసివస్తుందని హెచ్చరిస్తున్నాం.

మంచినీటి కటకట ఇట్లావుంటే అగ్ని ప్రమాదాలభయం ఇంకొకవైపు ప్రాణాలు తోడేస్తున్నది. ఈ ఎండలకు ఎప్పుడు ఎక్కడ ఏకొంప అంటుకొంటుందో. అగ్నిదేవుడి ఆకలికి ఎవరు బలికావలసివుంటుందోనని ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారు. ఏదైనా ప్రమాదం తటస్థిస్తే దాన్ని నివారించడానికి అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో వుండవు. జిల్లాలో నాలుగుచోట్ల— ఒంగోలు, చీరాల, కందుకూరు, మార్కాపురాలలో ఈ

—కొరవ 12వ పేజీలో

# గీతాజ్ఞాన యజ్ఞమట— చర్చి మైదానంలో— అబ్బ! ఏమిజనమండీ!

రాత్రి 8-30- జనం తండోపతండాలుగా వస్తున్నారు. వి. ఆర్. కాలేజి పక్కన చర్చి మైదానం జనాన్ని ఈనిందా అన్నట్లుండా ప్రవాహం. ఒకరోజు, రెండు రోజులుకాదు. దాదాపు నెలరోజులు. ప్రతిరోజూ జనప్రవాహమే. ఎంతలేదన్నా ఏడెనిమిదివేల మందితో చర్చి మైదానం నిండిపోయేది.

ఇంతకూ ఎవరా సినిమాతార? ఏమిటా ఆకర్షణ? తారకాదు; స్వామీజీ. నెల్లూరులో జనాకర్షణకు ఐతే తారన్నాకావాలి, లేదా స్వామి అయినాకావాలి. ఆ జనంపేరు, ఈ జనంపేరు అనుకోండి. ఐనా వాళ్లకున్న ఆకర్షణ మరొకరికి లేదుగదా?

శ్రీ కాళహస్తి శుకబ్రహ్మాశ్రమాధిపతి శ్రీ విద్యాప్రకాశానందగిరి 'గీతాజ్ఞాన యజ్ఞం' ఏప్రిల్ 10 తేదీన ప్రారంభమైంది: 30 తేదీన ముగిసింది, నిజంగా అది యజ్ఞమేననిపించింది. ఎవరో మునసీమతక అయితే సహజమే. కానీ ఈ వేదాంతసభలకు అన్ని రకాలవారు, అన్ని వయస్సులవారు ప్రతిరోజూ విరవిగా హాజరయ్యారంటే, అది ఆయన ఉపన్యాస మహిమేననాలి. స్వామీజీల ఉపన్యాసాలు సాధారణంగా అద్భుతంగా ఉంటాయని అంటుంటారు. కానీ ఈ స్వామీజీవంటి

**సభలు-సమావేశాలు**

ఉపన్యాసకులు, అంత జనరంజకంగా, విషయసుబోధకంగా ఉపన్యసించేవారు చాలా అరుదుగా ఉంటారని జనాభిప్రాయం.

స్వామీజీ గొప్ప తత్త్వవేత్త. ఎంత జటిల విషయాన్నయినా పిల్ల కథలతో, చతురోక్తులతో చక్కగా సుగ్రాహ్యంచేసే చాతుర్యం ఆయనసొత్తు. ఒకరోజు ఆయన ఉపన్యాసం విన్నవారు ఇక విడవలేరని, ప్రతిరోజూ సాయంత్రం 8 కే ఠంచనుగా హాజరుకాకతప్పదని అందరూ అనుకున్నారు. ఆ జనాన్ని' వారి ముఖ్యతను చూస్తుంటే నిజమే ననిపించింది.

ఈ యజ్ఞంలో స్వామీజీ భగవద్గీతను కరతలామలకంగా బోధించారు. ఆయన ఇరవైరోజుల ప్రసంగాన్ని ఒక్కచోటలో ముచ్చటించడం అసాధ్యం. కొన్ని విషయాలనుమాత్రం ఇక్కడ స్పృశిస్తాము.

పశీ పక్షిలాగా, పశువు పశువులాగా బ్రతుకుతుంది. అయితే నరుడు నరుడుమాదిరిగా కాకుండా నారాయణుడుగా వ్యవహరించాలి. అప్పుడే-మానవుడికి పశు-పక్ష్యాదులకు తేడా వుంటుంది. తప్పు చేసి పశ్చాత్తాపపడడం గొప్పకాదు, 'పూర్వ తాపం'తో తప్పుచేయకుండా నివారించడమే మానవత్వం" అన్నారాయన.

వైరాగ్యం అంటే ఏదో అని భ్రమపడుతుంటారు. బియ్యం నుంచి రాళ్లు ఏరినట్లు ఆత్మనుంచి చెడును విసర్జించి, మంచిని పెంచుకోవడమే నిజమైన వైరాగ్యం. ఇప్పుడు భగవంతుని పూజలు పునస్కారాలలో అర్చించి అదే దైవభక్తి అని మురిసిపోతున్నారు. కానీ అసలు నిజమైన భక్తి ఇదికాదు; ధర్మమార్గంలో పయనించడమే నిజమైనభక్తి; భగవంతుడికేపేరు ఏదైనాకావచ్చు, కాని, అతడొక్కడే. సాహసం, సద్బుద్ధి, శక్తి, ఉత్సాహం, పరాక్రమం ఎక్కడఉంటే అక్కడంతా భగవంతుడుంటాడని భగవద్గీత ప్రబోధిస్తున్నది. పాలనుంచి వెన్న తీసినట్లు, నిర్మలమయిన మనస్సునుచిలకరిస్తే భగవంతుడు వెలికివస్తాడు- అన్నారాయన.

నిత్యజీవితంలో క్రమశిక్షణాయుతంగా వుండాలని, నిరంతర జాగరూకతతో మెలగాలని, పాపం పామువంటిదని, దానిని ఎప్పుడూ దూరంగా వుంచాలని స్వాములవారు హితోపదేశం చేశారు. మితాహారం మితభాషణం జ్ఞానార్జన కవసరం; పరోపకారాన్ని మించిన సద్గుణం ఇంకొకటిలేదు.

—ఇవిధంగా సాగాయి ఆయన ఉపన్యా

—కొరవ 12 వ పేజీలో


కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం. ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National

సాంకేతిక నైపుణ్యం, జపాన్ కెరవు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

# తీరనికోర్కెలు, ఆరని ఆవేదన- జిల్లా గ్రామాధికార్ల మహాసభ

పాట. చివరిరోజుల్లో, విద్యుత్‌విరాళాలు ప్రోగు చేశారు. కొన్నివేలరూపాయలు వసూలైఉండాలి. కడపటిరోజున అన్నదానం పెద్దయెత్తునచేశారు.

మొత్తంమీద మల్లారెడ్డి అన్నట్టు

"తెలుగునాట భక్తిరసం
తెప్పలుగా పారుతోంది
డ్రైయినేజి సీస్టములేక
దేంజరుగా మారుతోంది!"

## గ్రామోద్యోగులసభ

నె. జి. గ్రామోద్యోగుల సంఘ సమావేశం 30 తేది టౌనుహాల్లో జరిగింది. దాదాపు వదారువందలమంది గ్రామోద్యోగులు హాజరైన ఈ సభను రాష్ట్రసంఘ సహాయకార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బారావు అధ్యక్షించారు.

ఒక్కటే విశేషం — ఈ సభలో జిల్లాలోని రెండు గ్రామోద్యోగ సంఘాలు ఏకమయ్యాయి. ఆ విభేదాలేమిటో మనకు అర్థమయ్యేవికావుగానీ. కొందరు గ్రామోద్యోగులు విడిపోయి, కేంద్రగ్రామాల గ్రామాధికారుల సంఘమంటూ ఒక సంస్థను స్థాపించారట. అదిప్పుడు నె. జి. గ్రామోద్యోగుల సంఘంలో కలిసిపోయింది.

గ్రామోద్యోగుల సమస్యలు రావణాసురుడి కాష్ఠంలాంటివి. తెగవు. తెల్లారవు. జీత భత్యాలు పెంచాలన్నారు; పనిభారం తగ్గించాలన్నారు; గ్రాట్యుటీ వగైరా సౌకర్యాలు ఏర్పర్చాలన్నారు. అన్నీ పాతపాటలో చరణాలే. పోతే, గ్రామలెక్కలు మరీ జాస్తిగా ఉన్నాయని; వాటిలో అనవసర్మైనవి తొలగించి సవరించాలనికూడా కోరారు. తెలంగాణా ప్రాంతంలోనట ఒక్కొక్క గ్రామాధికారి 51 లెక్కలు రాయాలట; ఆంధ్రప్రాంతంలో 24 అట. అన్నీ రాస్తున్నారాలేదా అన్నది వేరేప్రశ్న. అసలు వీట్ని ఆధునికీకరించడం గ్రామాధికారులకేగాక, జనానిక్కూడా ఉపయోగకరమే.

### సభలు-సమావేశాలు
[2 వ పేజీకొరవ]

గ్రామాల్లోని బంజెరుదొడ్లమీద అజమాయిషీ పంచాయితీ నుంచి తొలగించి తిరిగి తమకు అప్పగించాలని గ్రామాధికారులు కోరారు. తిన్నవనూళ్ళు హంషారుగా జరగడంలేదనే నెపంతో తమను పై అధికారులు హింసిస్తున్నారనికూడా వారు ఆరోపించారు.

కలెక్టరు శ్రీ కె. మురళీధర్ గ్రామాధికారులకొక సహకారసంఘం ఏర్పాటు చేశామని, చెప్పారు. పై అధికారులు నిజంగా హింసిస్తే చర్యతీసుకొంటామని; ఐతే తమకంటే పై అధికారులనే దృష్టి గ్రామోద్యోగులకూ ఉండాలని ఆయనన్నారు. ఎమ్మెల్యే శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి దీనికి ఒప్పుకోలేదు. తాసిల్దార్లు, ఆర్. ఐ. లు పెత్తనం చెలాయిస్తున్నారని; వారి అధికారజులం తగ్గకపోతే గ్రామోద్యోగులు తిరుగుబాటు చేయక తప్పదని ఘాటుగా ధాటీగా మాట్లాడారు.

శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి రెవిన్యూ విధానంలో మార్పులు రావాలన్నారు. గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ పొన్నపోలు వేణుగోపాలరెడ్డి, జాయింట్ కలెక్టరు శ్రీ వి. ఎస్. సంపత్ తదితరులుపన్యసించారు.

గౌరవ గ్రామోద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారావు, ఈ జిల్లాలో గ్రామాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ సుదీర్ఘ స్వాగతోపన్యాసంచేశారు. అధికార్లు గ్రామాధికారులపైన లేనిపోని ఆరోపణలతో చర్యతీసుకుంటే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. చివర్న శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం వందనాలు చెప్పారు.

అంతా బాగానే వుంది కానీ, ఆ మధ్య నెల్లూరులో రాజములోచన నాట్యం ద్వారా వసూలు చేసిన డబ్బులో దాదాపు 70 వేల దాకా లెక్క తేలాలని కొందరు గ్రామోద్యోగులు టౌన్‌హాలు వరండాలో బాహాటంగా విమర్శిస్తుండినారే! దాని సంగతేమిటో?

### బార్ విందులో ప్రధాన న్యాయమూర్తి

ఈసారి 'బార్‌డిన్నర్'కు ప్రధాన అతిథిగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య వచ్చారు. వేసవికి కోర్టు సెలవులు ప్రారంభమయ్యే ముందురోజున 28 తేదీన జరిగిన ఈ విందుకు హోస్టులాయరు శ్రీ జి. వెంకయ్యనాయుడు

సభను సీనియర్ లాయరు శ్రీ జి. సంజీవరావు అధ్యక్షించారు. స్వర్గీయ లేపూరు కృష్ణమూర్తిగారి చిత్రపటాన్ని ఆయన ఆవిష్కరించారు. స్వర్గీయ పెగళ్ళపాటి గోపాలరావు పటాన్ని శ్రీ వి. అనంతరామయ్య, స్వర్గీయ ఆమంచర్ల రామనాథరావు ఫోటోను శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి ఆవిష్కరించారు.

చల్లా కొండయ్యగారు అనుభవపూర్వకమైన అనేకానేక విషయాలు సుదీర్ఘంగా చెప్పారు న్యాయస్థానాలమీద ప్రజల నమ్మకం చెదిరిపోకుండా చూడాల్సిన బాధ్యత న్యాయమూర్తులు, న్యాయవాదులమీద ఉందని! న్యాయస్థానాల స్వాతంత్ర్యం ఎటువంటి పరిస్థితుల్లోనూ హరించరాదని న్యాయాధికారులు నిర్భయంగానో, నిష్పక్షపాతంగానో తమ ధర్మాన్ని నిర్వర్తించాలని ఆయనన్నారు. సామాన్యులకు న్యాయస్థానాలు అందుబాటు కావడానికి కోర్టుఫీజు తగ్గించాలన్నారు. పేదసాదలకు 'న్యాయ సహాయం' అందించేందుకొక పథకం రూపొందిస్తున్నామనీ; అందుగ్గాను హైకోర్టులో, జిల్లా, తాలూకా స్థాయిలో న్యాయసహాయ కేంద్రాలు స్థాపిస్తామని అన్నారు. బార్ కార్యదర్శి శ్రీ పి. దయాకరరెడ్ వందనాలతో సభ ముగిసింది.

సభానంతరం యువన్యాయవాదులు 'నథింగ్ బట్ ట్రూత్' అనే హాస్యరసస్ఫోరకమైన నాటకం చక్కగా ప్రదర్శించారు. తర్వాత వెంకయ్యనాయుడుగారి బార్ డిన్నర్ జోరుగావుంది. భోజనానంతరం ఇంకా ఏవో నాటకాలుండినాయి కానీ మొదటినాటకంతోనే ఓపిక చచ్చిపోయింది.

మా అభిప్రాయమేమిటంటే- కోర్టులకు వేసవిసెలవులెంతదండగో, బార్ డిన్నర్ పేర ఏటా ఒక్కొక్క లాయరుకు ఏ ఐదారువేలో చిలుమువదలగొట్టడంకూడా అంతే దండగ. ఏమంటారు?

### జనవాణి
[3 వ పేజీకొరవ]

ప్రభుత్వం ఒక్క పత్రికా ప్రకటనతో ఈ గందరగోళాన్నంతా తేల్చిపారేసింది. "ముందటేడు ప్రశ్నలుచూసి ఈసారి ప్రశ్నలు ఊహించివుంటారు" అన్నాడొక ప్రభుత్వాధికారి. ఎంత నీతిమాలిన ప్రకటనో చూడండిఇది. అటువంటి ఊహలకు ఆస్కారం లేకపోలేదు. కానీ వచ్చిన వన్నీ కల్తీలేని నిఖార్సయిన ప్రశ్నలు, వరుసనెంబరుతోసహా అచ్చుగుద్దినట్లు వచ్చాయని. దీన్నిబట్టి ఈ వ్యాపారం ఎంత వాస్తవమో అర్థమౌతుంది. ఇటువంటి ప్రహసనాలు ప్రభుత్వం పరుపు తీస్తాయి. ఇప్పటికైనా ఒక ఉన్నతాధికార సంఘం నియమించి దీనిగురించి విచారణ జరిపించాలి.

కావలి —పి. నాగేశ్వరరావు

### ఒంగోలు
(2 వ పేజీ కొరవ)

ప్రాణంటే, అందులో ఏరాలలోతప్ప మిగతామాదింటిలో ఒక్కటంటే ఒక్కటి లెక్కన సైరింజన్లు వున్నాయి. ఇక కనిగిరి, దర్శి, పొదిలివంటి తాలూకాలలో శకటాలు, కేంద్రాలు, రెండూలేవు. దొంగలువద్ద ఆరునెలకి పోలీసులొచ్చినట్టు, ఈతాలూకాలలో ప్రమాదంజరిగి అంతా బూడిద అయిపోయిన తర్వాత సైరింజన్లువస్తాయి. చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకొని ఉపయోగం ఏముంది? ఇదీ ప్రకాశంజిల్లాపరిస్థితి.

PHONE: 1843

M.B., B.S
ENTRANCE

Classes from
10-5-1979

RAJU
TUTORIALS

H. O. Chakali Street, NELLORE.
Branch: Opp: Fish Market, NELLORE.

సింహపురి ముంగిట
రతనాల రంగవల్లికలు దిద్దుకొంటున్న
మురళీకృష్ణావారి అపురూపసృష్టి

మురళీకృష్ణా భవన్
మద్రాసుబస్టాండు - నెల్లూరు

స్వీట్సు, సావరీస్, కూల్‌డ్రింక్స్ హోమ్
త్వరలో ప్రారంభం

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)